# బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



తల్లాడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తాళ్లపెంటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వేంసూరు : లింగపాలెంలో...

తల్లాడ, అక్టోబర్ 31 : సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ తల్లాడ మేజర్ పంచాయతీ పరిధిలోని తల్లాడ, నారాయణపురం జింకలకాలనీలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యే సండ్రను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కాంపెల్లి రాము, పట్టణ అద్యక్షుడు జీ.వీ.ఆర్, ఉపాధ్యక్షుడు సంఘసాని శ్రీను, ఉపసర్పంచ్ గుండ్ల వెంకటి, కోఆప్షన్‌సభ్యులు ఎస్.కే.ఈసూబ్, పాస్టర్ శ్రీను, తేళ్లూరి రఘు, బీఆర్ఎస్ యూత్ నాయకులు, మహేశ్, శివ, వెంకటి పాల్గొన్నారు.

**పెనుబల్లిలో...**

పెనుబల్లి, అక్టోబర్ 31 : సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ మండల నాయకులు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేసి ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. తాళ్లపెంటలో ఎస్సీయూత్ నాయకులు కొలిగిపోగు అంజి, కోటా ప్రసాద్, తేళ్లూరి ఆంజనేయులు, రవి, మూసేయ, తదితరులు ప్రచారం నిర్వహించారు.

**లింగపాలెంలో...**

వేంసూరు, అక్టోబర్ 31 : సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ మండల పరిధిలోని లింగపాలెంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యర్రా రమేశ్, ఎంపీటీసీ నున్నా రాంబాబు, సింగపోగు ప్రసాద్, మోరంపూడి ప్రసాద్, ఉడతనేని వెంకటేశ్వరరావు, నరుకుళ్ల కృష్ణయ్య, ఆంబోజు నరసింహారావు, సింగపోగు నాగేశ్వరరావు, రాయల నరేంద్ర, మోరంపూడి శ్రీనివాస రావు, బొట్టు రత్నాకర్, ఉడతనేని కృష్ణారావు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి





వేంసూరు, అక్టోబర్ 31 : కల్లూరులో జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల శంఖారావంలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ బుధవారం కల్లూరు షుగర్ ఫ్యాక్టరీ వద్ద జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న దృష్ట్యా మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో ఎంపీటీసీ గొర్ల శ్రీనివాసరావు, నున్నా రాంబాబు, లింగపాలెం ఉపసర్పంచ్ యర్రా రమేశ్, నాయకులు దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, దొడ్డ చెన్నకేశవ రెడ్డి, సింగపోగు ప్రసాద్ పాల్గొన్నారు.

**తల్లాడలో...**

తల్లాడ, అక్టోబర్ 31 : కల్లూరులో బుధవారం నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శీలం కోటారెడ్డి కోరారు. మంగళవారం తల్లాడలో వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గెలుపే లక్ష్యంగా కల్లూరులో జరిగే సీఎం కేసీఆర్ సభకు తల్లాడ మండలం నుంచి భారీగా ప్రజలు తరలిస్తున్నట్లు తెలిపారు.

**పెనుబల్లిలో...**

పెనుబల్లి, అక్టోబర్ 31 : నవంబర్ 1న కల్లూరులో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు కోరారు. మంగళవారం పెనుబల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేసీఆర్ బహిరంగ సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, నాయకులు లక్కినేని వినీల్, మందడపు అశోక్‌కుమార్ ఉన్నారు.

**భారీగా తరలిరండి..**

సత్తుపల్లి, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం కల్లూరులో జరగబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరవుతారని, సత్తుపల్లి పట్టణ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో కల్లూరు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

# చంద్రబాబుకు బెయిల్‌పై ఎమ్మెల్యే సండ్ర హర్షం

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 31 : అక్రమ కేసుల్లో అరెస్టు అయిన చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి మచ్చలేని మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు చేసి ఇలా రాజకీయ వేధింపులకు గురిచేయడం బాధాకరమన్నారు. మంగళవారం సాయంత్రం హైకోర్టు బెయిల్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, ఆయురారోగ్యాలతో నారా చంద్రబాబు ఉండాలని, చెడుపై అంతిమంగా మంచి విజయం సాధిస్తుందని ఆయన అన్నారు.

**కల్లూరులో...**

కల్లూరు, అక్టోబర్ 31 : ఏపీ మాజీ సీఎం చంద్రబాబు బెయిల్‌పై విడుదలైన శుభసందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తన అనుచరులతో కల్లూరు పట్టణంలో పటాకులుకాల్చుతూ, మిఠాయిలు తినిపించి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబుకు కోర్టు ద్వారా బెయిల్ మంజూరు కావడం శుభపరిణామమని, ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని, అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్లు, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, లక్కినేని రఘు, పెద్దబోయిన శ్రీనివాసరావు, కీసరి వెంకటేశ్వరరెడ్డి, పెడకంటి రామకృష్ణ, వెంకటయ్య, మేకల కృష్ణ, బొప్పన రామారావు, ఇస్మాయిల్, కొరకొప్పు ప్రసాద్, దార్ల నర్సింహారావు, పాలడుగు శంకర్‌రావు, సరాబు వెంకటేశ్వరరావు, సీహెచ్.కిరణ్ పాల్గొన్నారు.



పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ నాయకులు



కల్లూరులో...

**పెనుబల్లిలో...**

పెనుబల్లి, అక్టోబర్ 31 : చంద్రబాబునాయుడు బెయిల్‌పై విడుదల కావడం పట్ల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని వీఎం బంజర రింగ్‌సెంటర్‌లో బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, కార్యదర్శి భూక్యా ప్రసాద్, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, లగడపాటి శ్రీనివాసరావు, కొప్పుల గోవిందరావు, కొత్తగుండ్ల అప్పారావు, తేజావత్ తావునాయక్, తేళ్లూరి నాగేశ్వరరావు, గౌస్, కుమారి, మల్లెల సతీశ్, వెంకట్రావు, వెంకటేశ్వరరావు, తాళ్లూరి సురేశ్, రమణ, తాళ్లూరి శేఖర్‌రావు, మరకాల చంటి పాల్గొన్నారు.

## మందపాటి కుటుంబానికి 'బండి' పరామర్శ



మాధవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బండి పార్థసారధిరెడ్డి

సత్తుపల్లిరూరల్, అక్టోబర్ 31 : పట్టణానికి చెందిన లయన్స్ బాధ్యులు, కేపీఆర్ స్కూల్ నిర్వాహకులు మందపాటి ప్రభాకర్‌రెడ్డి తండ్రి మాధవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న హెటిరో డ్రగ్స్ అధినేత, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి మంగళవారం రాత్రి ఆయన స్వగృహానికి వెళ్లి మాధవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కొండపల్లి రమేశ్‌రెడ్డి, గండ్ర సోమిరెడ్డి, గంగా సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌ది రక్త చరిత్ర



పెనుబల్లి, అక్టోబర్ 31 : ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రక్తాలు పారిన చరిత్ర అందరికీ తెలిసిందేనని, ఆ సంస్కృతిని మళ్లీ పచ్చని తెలంగాణలో తిరగరాయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని ఎంపీపీ లక్కినేని అలైఖ్య ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని వీ.ఎం.బంజరలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఓటమి భయంతో కాంగ్రెస్ హింసకు పాల్పడుతున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు హింసకు తెరలేపారన్నారు. రక్తాన్ని పారించే కాంగ్రెస్ పార్టీ కావాలో పచ్చని పల్లెలు ప్రశాంతంగా ఉండే కేసీఆర్ పాలన కావాలో తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ కేసీఆర్ అడ్డా అని, ఇక్కడ ఎవరి కుట్రలు, కుతంత్రాలు చెల్లవన్నారు. దమ్ముంటే ఎన్నికల్లో మీ సత్తా చూపించుకోవాలని, అంతేకానీ వ్యక్తులపై దాడి చేయడం సిగ్గుచేటు నీతిమాలిన పని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పకుండా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని, ఎవరి కుట్రలు కుతంత్రలు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి సీఎం అయ్యి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతారన్నారు.

## బెటాలియన్‌లో ఏక్తాదివాస్ వేడుకలు

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 31 : గంగారం 15వ పోలీస్ బెటాలియన్‌లో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తాదివాస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు హాజరై పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, సిబ్బందితో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ దళాధిపతులు నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే హత్యా రాజకీయాలు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 31 : కాంగ్రెస్ పార్టీ అంటేనే హత్యా రాజకీయాలకు పెట్టింది పేరుగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవహరిస్తుందని సత్తుపల్లి బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తా ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడే ఇందుకు నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం సాయంత్రం స్థానిక ఎన్నికల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని శాంతియుతంగా సాధించి శాంతిపరిపాలన చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ గూండాలు అరాచకం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల్లో సౌమ్యుడైన దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిపై దాడిచేయడం కాంగ్రెస్ గుండాయిజానికి దర్పం పడుతుందని చెప్పారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, డీసీసీబీ డైరెక్టర్ సంజీవరెడ్డి, చల్లగుళ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రఫీ, అంకమరాజు, నాయకులు నరుకుళ్ల శ్రీను, నడ్డి ఆనందరావు, నర్సింహారెడ్డి, రాఘవేంద్ర, రాము, అబ్దుల్లా పాల్గొన్నారు.